# ‘అసఫ్-ఉల్-అక్బర్’ పత్రికను ప్రారంభించినవారు?

విజేత

For Feedback...
vijetha.nt@gmail.com

## జనరల్ స్టడీస్

- పల్లవుల కాలంలో ప్రభుత్వానికి కుమ్మరివారు చెల్లించిన పన్ను **- కుశక్కాణం**
- పల్లవుల కాలంలో మహేంద్రవర్మ పాలనలో తొండ మండలంలో మొదటిసారి గుహాలయాలు నిర్మించినట్లుగా తెలుపుతున్న శాసనం **- మండగపట్టు శాసనం**
- సీయమంగళంలోని గుహాలయాన్ని, ఒకేరాతితో నిర్మించిన ఆదివరాహ దేవాలయాన్ని నిర్మించినది **- వైష్ణవ మతస్థుడైన సింహవిష్ణువు**
- మహామల్లపురం (మహాబలిపురం)లో చైనా యాత్రికుల కోసం ‘చీనాపగోడ’ అనే బౌద్ధవిహారాన్ని నిర్మించినది **- రెండో నరసింహ వర్మ**
- మొదటి మహేంద్ర వర్మకు ఉన్న ‘సంకీర్ణ జాతి’ అనే బిరుదును బట్టి గొప్ప నాయకుడై, సంకీర్ణ జాతి అనే ‘తాళజతి’ని కనిపెట్టాడని నిరూపిస్తున్న శాసనం **- పల్లవరం గుహ శాసనం**
- మఖ్దూం మొహియుద్దీన్ లెక్చరర్‌గా పనిచేసిన, 1921లో సిటీ కాలేజీగా మారిన పాఠశాల **- దార్ ఉల్ ఉలూం (1865)**
- హైదరాబాద్ హైకోర్టులో న్యాయవాదిగా పనిచేసిన, మహారాష్ట్ర పరిషత్తు స్థాపకుల్లో ఒకరైన, హైదరాబాద్ రాష్ట్ర శాసనసభకు ఏకైక స్పీకర్‌గా 1952 నుంచి 1956 వరకు పనిచేసినవారు **- కాశీనాథరావు వైద్య**
- ఆదిలాబాద్ గోండు పోరాట యోధుడు కుమ్రంభీమ్‌కు సహకరించిన హైదరాబాద్ న్యాయవాది **- మౌల్వీ సిరాజుల్ హసన్ తిర్మీజి**
- ముస్లిం మతంలోని ఒక శాఖ అయిన సూఫీల్లో ఉన్న వర్గాలు (సిల్సిలాలు) **- చిస్తియా, సుహ్రామర్దియా, కాదిరియా**
- ఔరంగజేబ్ కాలంలో భరత్‌పూర్‌ను రాజధానిగా చేసుకుని పరిపాలిస్తున్న సూరజ్‌మల్ జాట్ల తిరుగుబాటును అణచడానికి ఏ కచ్వా రాజు సహాయం తీసుకున్నాడు **- రాజా బిషన్ సింగ్**
- రెండో బహదూర్ షా ద్వారా రూ.50 వేతనం పొందిన మీర్జా అసదుల్లాఖాన్ గాలిబ్ 1797, డిసెంబర్ 27న ఆగ్రాలో జన్మించారు. ఈయన పూర్వీకులు టర్కీ దేశస్థులు. గాలిబ్ మరణించిన సంవత్సరం **- 1869, ఫిబ్రవరి 17**

> - పల్లవ నరసింహవర్మ బిరుదులు
>   – **పరమేశ్వర వర్మ, కాలకాల, రణజయ, రణవిక్రమ, అపరాజిత, అమిత్రమల్ల, అతిరణచండ, అరిమర్దన, అహవకేసరి, అప్రతివిక్రమ, అకందళిని, అమిత్రాళని, అపాతదుర్దర, పరచక్రమర్దన, పార్థవిక్రమ, సమరధనంజయ, చిత్రకార్ముక, సంగ్రామరామ, ధనశూర**

- హైదరాబాద్ రాష్ట్రంలో కాగితపు కరెన్సీ చెలామణి అయిన సంవత్సరం **- 1918**
- 1927లో ఏర్పడిన ముస్లింల సాంఘిక మత సంస్థ ‘అంజుమన్–ఎ–తబ్లిక్–ఎ–ఇస్లాం’కు అధిపతి అయిన నిజాం బంధువు **- జాగీర్దార్ బహదూర్‌యార్ జంగ్**
- 26వ అఖిల భారత కిసాన్ మహాసభ 1989, ఏప్రిల్ 27 నుంచి 30 వరకు ఖమ్మంలో వేయిమంది ప్రతినిధులతో జరిగింది. ఈ సభ స్థాపన జరిగిన సంవత్సరం **- 1936**
- గుంటూరులో ప్రథమ ఆంధ్ర రాష్ట్ర రైతు మహాసభ జరిగిన ఏడాది **- 1936**
- వాకాటక రాజు హరిసేనుడు ఆంధ్రను జయించినట్లు తెలుపుతున్న శాసనం **- అజంతా గుహ శాసనం**
- కాకతీయ గణపతి దేవుని సైన్యాధిపతుల్లో ఒకడైన మల్యాల గుండయ భార్య కుప్పాంబిక (గోనవంశం) వేయించిన వర్ధమానుపురం (వడ్లమాను) శాసనాన్ని రచించింది **- మయూర సూరి**
- శ్రీకృష్ణదేవరాయలు 1516లో అనంతగిరి దుర్గాన్ని జయించాడని తెలుపుతున్న, నంది తిమ్మన రచించిన ‘పారిజాతాపహరణం’లోని పదాలు **- కినుకుమీఅననంతగిరి క్రిందపడవేసే**
- నల్లగొండ జిల్లాలోని దేవరకొండను పాలించిన కాకతీయ సామంత రాజు ప్రసాదిత్యుడు రాణి రుద్రమదేవి కాలంలో పొందిన బిరుదు **- కాకతీయ రాజ్యస్థాపనాచార్య**
- వినోబాభావే ఆశయాలతో 1954లో హైదరాబాద్‌లోని గాంధీ భవన్ నుంచి ఆర్కే రామలింగారెడ్డి తెలుగులో నడిపిన పత్రిక **- భూదానం**
- పాల్వంచ సంస్థాన చరిత్రను తెలిపే ‘అశ్వరాయ చరిత్ర, శ్రీరామపట్టాభిషేకం’ అనే కావ్యాలను రచించిన కవి **- వెంకటరామయ్య**
- చైత్రమాసంలో బెజ్జంకి జాతర జరిగే లక్ష్మీనర్సింహ స్వామి దేవాలయం ఎక్కడ ఉంది **- సిద్దిపేట జిల్లా**
- సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత, ఖమ్మం జిల్లా చింతకానిలో జన్మించిన ఉత్పల సత్యనారాయణాచార్య రచించిన పుస్తకాలు– రసధ్వని, ఈ జంట నగరాలు **- హేమంత శిశిరాలు, గజేంద్రమోక్షం, భ్రమరగీతం, శ్రీకృష్ణ చంద్రోదయం**
- జనగామ దగ్గరలోని నిడికొండలో కుందేశ్వరాలయం, తటాకాన్ని నిర్మించిన గణపతిదేవుని సోదరి, కుందవరం శాసనకర్త **- కుందమాంబ**
- తెలంగాణలో గ్రామదేవతలను పూజించేవారిలో ముఖ్యులైనవారు– జక్కలవాళ్లు, పంబళ్లు (బైండ్ల), పోతరాజులు

**పోటీ పరీక్షల ప్రత్యేకం**

- బంకించంద్ర చటర్జీ రాసిన దుర్గేష్ నందిని నవలను తెలుగులోకి అనువదించినవారు **- చాగంటి శేషయ్య, వెంకటపార్వతీశ్వర కవులు, ఒంగూరు సుబ్బారావు, ఉల్లిగుండం రంగారావు**
- ఆనందమఠ్ నవలను తెలుగులోకి అనువదించిన కవులు **- మాడపాటి హనుమంతరావు, ఓవై దొరస్వామి. వీరు వేర్వేరుగా అనువదించారు.**


> - హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ ప్రథమ మహాసభ ఎక్కడ జరిగింది **- హైదరాబాద్‌లోని ముషీరాబాద్**

- బెంగాలీ రచయిత శరత్‌చంద్ర బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాసిన నవల **- పథేర్‌దాబి (దారిహక్కు)**
- హరిజనాభ్యుదయంపై తెలుగులో వెలువడిన మొదటి నవల అనదగినది **- 1913లో తల్లాప్రగడ సూర్యనారాయణ రాసిన ‘హెలావతి’**
- తెలుగులో రాజకీయోద్యమాన్ని ప్రతిబింబించిన తొలి నవల **- 1920లో వేలూరి శివరామశాస్త్రి రాసిన ఓబయ్య**
- అడవి బాపిరాజు 1945లో రాసిన ఏ నవలలో మహాత్మా గాంధీ నడిపిన ఉద్యమాలన్నీ కనిపిస్తాయి **- కోనంగి**
- భగవద్గీతను ఇంగ్లిష్‌లోకి అనవదించి భారతీయుల హృదయాల్లో జాతీయోద్యమ బీజాలు నాటిన ప్రథమ మహిళ **- అనిబీసెంట్**
- ‘చివరకు మిగిలేది’ నవలా రచయిత బుచ్చిబాబు అసలు పేరు **- శివరాజు వెంకటసుబ్బారావు. ఈ నవల మొదటి పేరు ఏకాంతం**
- 1892లో బ్రిటిష్‌వారి కామన్స్ సభకు ‘ప్రిన్స్‌బరి’ నియోజకవర్గం నుంచి ఎన్నికైన ప్రథమ భారతీయుడు **- దాదాభాయ్ నౌరోజీ (1825-1917)**
- జునాగఢ్ సంస్థానాధిపతి సర్ మహబత్ ఖాన్ రసూల్ ఖాన్ మంత్రి దివాన్ ఖాన్ బహదూర్ అబ్దుల్ ఖాదిర్ మహ్మద్ హుస్సేన్‌లకు ఇండియన్ యూనియన్‌లో చేరడం ఇష్టంలేదు. 1947, జూలై 25న లార్డ్ మౌంట్ బాటన్ ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరైన నవాబు సోదరుడు **- సుబీభక్ష్**
- గ్వాలియర్ సర్దారుల్లో ఒకరైన మాన్‌సింగ్ ద్రోహంవల్ల బ్రిటిష్‌వారు ఎవరిని ఉరితీసిశారు **- తాంతియాతోపే (1859, ఏప్రిల్ 19)**
- ఛత్రపతి శివాజీ 53వ ఏట చనిపోయేనాటికి (1680, ఏప్రిల్ 5) ఎనిమిది మంది భార్యలు, ఇద్దరు కుమారులు, ఆరుగురు కుమార్తెలు ఉన్నారు. మొఘల్ సేనాని దిలేర్ ఖాన్‌తో చేరి, నిరంతర యుద్ధాలతో ఆరోగ్యం దెబ్బతిని మరణించిన శివాజీ పెద్ద కుమారుడు **- శంభాజీ**
- నెహ్రూ ఎవరికి ఇచ్చిన జాతీయ పతాకాన్ని మోతీలాల్ అనే అతడు సుల్తాన్ బజార్‌లో ఆవిష్కరించారు **- రామానంద తీర్థ (1947, ఆగస్టు 15)**
- 1930లో గాంధీజీ నడిపిన ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్న సంగెం లక్ష్మీబాయి అరెస్ట్ అయి ఏ జైలులో శిక్ష అనుభవించారు **- రాయవెల్లూరు**
- తూర్పు చాళుక్యుల కాలంలో రాజమండ్రిలో నిర్మించిన ఏ ఆలయాన్ని పడగొట్టి 1324లో మసీదు నిర్మించారు **- వేణుగోపాల స్వామి ఆలయం**
- పెదకోమటి వేమారెడ్డి తర్వాత, అతని కుమారుడు రాచ వేమారెడ్డి (1420–24) రాజై పురిటి సుంకం వసూలు చేశాడన్న కోపంతో ముత్యాలమ్మ గుడి వద్ద కత్తితో పొడిచి చంపిన అతని సేవకుడు **- సవరం ఎల్లయ్య**
- శ్రీకృష్ణదేవరాయలు కళింగపై దాడికి పాల్పడిన సమయంలో కులీకుతుబ్ ఉల్‌ముల్క్ ఎక్కడ దాడికి పాల్పడ్డాడు **- పానగల్లు**
- నాగార్జునుని తాంత్రిక గురువు నరహునితో పూజింపబడిన ప్రథమ బోధిసత్వుడు ‘మంజూరి’. రెండో బోధిసత్వుడు **- అమితాభ**
- 1949, వరంగల్‌లో ఏర్పాటు చేసిన ప్రథమ విశాలాంధ్ర మహాసభలో పాల్గొన్నవారు **- బూర్గుల రామకృష్ణారావు, స్వామి రామానంద తీర్థ, బిందూ**
- గాంధీజీ ‘హరిజన్’ పత్రికను ఎవరి సాయంతో 10 వేల కాపీలతో ఆంగ్లంలో 1933, ఫిబ్రవరి 11న ప్రారంభించారు **- ఘనశ్యామదాస్ బిర్లా**
- ఉత్తర తిరుపతిగా పిలిచే ‘కిచ్చన్నపల్లి వేంకటేశ్వరస్వామి’ ఆలయం ఎక్కడ ఉంది **- పాత మెదక్ జిల్లా**
- 1934లో హిందీలో గుజరాత్‌లో అహ్మదాబాద్ నుంచి వెలువడిన ‘నవజీవన్’ అనే మాసపత్రిక ఎడిటర్ **- ఇందూలాల్ వాగ్నిక్ (గాంధీజీ బాధ్యతలను స్వీకరించి వార్తాపత్రికగా మార్చారు)**
- నిజాంల పాలనలో అజంతా గుహల పునరుద్ధరణ వంటి సంస్కరణలతో సంబంధమున్న ప్రధానమంత్రి **- సర్ అక్బర్ హైదరీ (1937 సెప్టెంబర్-1941 మార్చి)**
- హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ స్థాపకుల్లో ఒకరు, 1948–49లో అధ్యక్షుడిగా పనిచేసిన కన్నడ వ్యక్తి **- జనార్దనరావు దేశాయ్**
- 1935లో నిజామత్ జంగ్ బహదూర్, పద్మజానాయుడు, మీర్ అక్బర్ అలీఖాన్, కాశీనాథరావు వైద్య మొదలైనవారు స్థాపించిన సంస్థలు **- నిజాం ప్రజాసంస్థ, నిజామ్స్ సబ్జెక్ట్స్ లీగ్**
- హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్‌కు తొలి అధ్యక్షుడు **- గోవిందరావు నానల్**
- భారతదేశంలో మొఘల్స్ ప్రభావం ఉన్న ప్రతి చోట ఫసలీ కాలమానం మొదలైంది. డా. హషీం అమీర్ అలీ ఈ ఫసలీ కాలాన్ని గ్రెగేరియన్ కాలమానంతో సమానం చేయాలని నిజాం ప్రభుత్వాన్ని ఎప్పుడు ఒప్పించాడు **- 1948**
- హైదరాబాద్ స్టేట్ ప్రధానిగా మీర్ లాయక్ అలీ 1947, డిసెంబర్ 18న నియమితులు కాగా, అతడు తన మంత్రివర్గంలోకి తీసుకున్న నలుగురు హిందూ మంత్రులు **- పింగళి వెంకటరామిరెడ్డి (ఉప ప్రధాని), బీఎస్ వెంకట్రావు, మల్లికార్జునప్ప, జేవీ జోషి**
- ఆరు పుటల ‘అసఫ్–ఉల్–అక్బర్’ అనే ఉర్దూ వారపత్రిక హైదరాబాద్‌లోని రెసిడెన్సీ బజారులోని నారాయణ స్వామి మొదలియార్ ఎప్పుడు ప్రారంభించారు **- 1878, ఫిబ్రవరి 1**

> - బ్రిటిష్ ప్రభుత్వం 1813లో చార్టర్ చట్టం ద్వారా ఏడాదికి రూ.1 లక్ష విద్యాభివృద్ధికి ఖర్చు చేయాలని నిర్ణయించింది. ఈ డబ్బును ప్రాచ్య భాషలైన సంస్కృతం, అరబ్బీలను బోధించడానికి ఉపయోగించాలని మన్రో, ఎల్ఫిన్‌స్టన్ కోరగా.. ఇంగ్లిష్ బోధించాలని ప్రతిపాదించినవారు **- రాజారామ్మోహన్, మెకాలే**

- 1864లో సికింద్రాబాద్‌లోని జేమ్స్ స్ట్రీట్ నుంచి జీపీఎఫ్ గల్లగల్ నడిపిన ఆంగ్ల వారపత్రిక **- ది దక్కన్ టైమ్స్**
- హైదరాబాద్‌లో 1882, డిసెంబర్ 26న చాదర్‌ఘాట్‌లో థియోసాఫికల్ సొసైటీని స్థాపించినవారు **- రామస్వామి అయ్యర్**
- ప్రస్తాన త్రయంగా పిలిచే వాటిలో భగవద్గీత ఒకటి. దీనికి ప్రప్రథమంగా భాష్యం రాసింది **- శంకరాచార్యులు (1 గీత, 2 ఉపనిషత్తులు, 3 బ్రహ్మసూత్రాలు)**
- జైన మత ఆచార్యులు సంస్కృతంలో రాసిన తాత్విక గ్రంథాలు **- ఉమాసూత్రం, నేమిచంద్రుని ద్రవ్యసంగ్రహం (క్రీ.శ.1150), ప్రభాచంద్రుని-ప్రమేయ కమల మార్తాండం**
- శంకరాచార్యులు రాసిన బ్రహ్మసూత్ర భాష్యానికి, ఆయన అనుయాయి ఆనందగిరి రాసిన వ్యాఖ్యానం **- న్యాయనిర్ణయం**

సిలివేరు లింగమూర్తి
విషయ నిపుణులు
నల్లగొండ



- చమత్కార చంద్రిక అనే అంలకార శాస్త్రగ్రంథాన్ని రచించిన కవి **- విశ్వేశ్వరుడు (సర్వజ్ఞ సింగభూపాలుని (రాచకొండ) ఆస్థాన కవి)**
- 16వ శతాబ్దానికి చెందిన శతాధిక గ్రంథకర్త **- అప్పయ్యదీక్షితులు (కొంతకాలం పెనుగొండలో నివసించారు)**
- 13వ శతాబ్దంలో క్రమదీశ్వరుడు అనే కవి పాణిని రచించిన వ్యాకరణానికి రాసిన వ్యాఖ్యానం **- సంక్షిప్తసారం**
- నవరత్నాల్లోని వరరుచి అనే కవి ప్రకారం నాలుగు ప్రధాన ప్రాకృతాలు **- మహారాష్ట్రీ, శౌరసేనీ, పైశాచీ, మాగధి**
- జైన మత శాఖ అయిన శ్వేతాంబరులు తమ ధర్మ (మతం) ప్రచారం కోసం సృష్టించిన భాష **- అర్ధమాగధి**
- షోడశ మహాజనపదాల్లో ఒకటైన ‘శూరసేన’ నుంచి ఏర్పడిన భాషే శౌరసేనీ. కొందరి పండితుల అభిప్రాయం ప్రకారం ఈ శౌరసేనీ భాష నుంచి పుట్టిన భాషలు **- హిందీ, గుజరాతీ, తూర్పు పంజాబ్**

> - అష్టాదశ పురాణాల్లో ‘సాత్విక’ పురాణాలు **- విష్ణు, నారద, భాగవత, గరుడ, పద్మ, వరాహ**
> - ‘రాజస’ గుణంగల పురాణాలు **- బ్రహ్మ, బ్రహ్మండ, బ్రహ్మవైవర్త్య, మార్కండేయ, భవిష్య, వామన**
> - ‘తామస’ గుణంగల పురాణాలు **- మత్స్య, కూర్మ, లింగ, శివ, స్కాంద, అగ్ని**

- పురాణాలు 18, ఉప పురాణాలు 18 కాగా.. కనిపిస్తున్న నాలుగు ఉపోపపురణాలు **- గణేశ, మౌద్గల, కాశీ, కల్కి**
- వ్యాసుడు రాసిన మహాభారతంలోని 18 పర్వాల్లో అదిపెద్దది శాంతిపర్వం. అతిచిన్నది **- మహాప్రస్తానిక**
- పాణిని అష్టాధ్యాయి వ్యాకరణంతోపాటు రచించిన ఇతర గ్రంథాలు **- జాంబవతీ విజయం లేదా పాతాళ విజయం, అనుమహాకావ్యం**
- వ్యాసుడు తన ముఖ్య శిష్యుడైన శుకునితోపాటు సూతునికి కూడా పురాణాలు వినిపించారు. సూతునికిగల మరో పేరు **– రోమహర్షణుడు**
- పురాణాల్లో లేకపోయినప్పటికీ కాశ్మీరదేశ చరిత్ర ఎవరిని గురించి తెలుపుతున్నది **- నాగవంశ నాయకుడైన నీలుడు అనే రాజు**
- ప్రాకృతాన్ని వదిలి సంస్కృతంలో రచనలు చేసిన బౌద్ధ కవి పండితుల్లో ప్రథముడు **- అశ్వఘోషుడు**
- ‘కుంతేశ్వర దౌత్యం’ అనే కావ్యాన్ని కూడా మహాకవి కాళిదాసు రాశాడని తెలుపుతున్న కవి **- క్షేమేంద్రుడు**
- ‘కాశికా వృత్తి’ (క్రీ.శ. 600) అనే గ్రంథంలో భీమకవి (బౌమకుడు) అనే పేరుగల కవి ‘రావణార్జునీయం లేదా అర్జున రావణీయం’ అనే 27 సర్గల కావ్యం ఎవరెవరికి జరిగిన యుద్ధాన్ని తెలుపుతున్నది **- రావణ-కార్త్యవీర్యార్జునుడు**
- సంస్కృత పంచ మహాకావ్యాల్లో ఒకటైన ‘కిరాతార్జునీయం’ను రచించిన భారవి గురించి వివరించిన శాసనం **- ఐహోల్**

# లంబకోణ త్రిభుజ అంతర వ్యాసార్ధం?

## త్రిభుజములు

(ముఖ్యాంశాలు)

⇒ క్షేత్రగణితం, రేఖాగణితం పటాల కొలతలకు సంబందించిన శాస్త్రం.

⇒ క్షేత్రగణితాన్ని ఆంగ్లంలో Mensuration అందురు.

⇒ లాటిన్ భాషలో Mensuration అంటే కొలత అని అర్ధం.

⇒ పొడవులు, వైశాల్యాలు, ఘనపరిమాణాలను గుర్చి క్షేత్రగణితం తెలుపుతుంది.

⇒ మన ప్రాచీన భారతీయుడు ఆర్యభట్ట రచించిన ఆర్యభట్టీయంలో "గణిత పాద "అనే అధ్యాయంలో 'క్షేత్ర వ్యవహార" అనే భాగంలో క్షేత్రమితి ప్రస్తావించబడి ఉంది.


⇒ క్షేత్రవ్యవహారయందు 6వ శ్లోకం త్రిభుజస్వఫలం శరీరం సమదలకోటి భుజార్ధసంవర్గ: దీని అర్ధం త్రిభుజ వైశాల్యము త్రిభుజ ఎత్తును అర్ధభుజం (భూమి)తో గుణిస్తే వస్తుంది.

- **క్షేత్రమితి :**
  జ్యామితి పటాల వైశాల్యాలను, ఘనపరిమాణాలనుగణించే గణిత విభాగమును క్షేత్రమితి అంటారు.
- **చుట్టుకొలత:**
  ఒక సంవృత పటం చుట్టూ దాని సరిహద్దు వెంట ఒకసారి తిరిగి రావడానికి ప్రయాణించ వలసిన దూరమును దాని చుట్టుకొలత అంటారు. చుట్టు కొలతను మీ, సెం.మీ, కిమి లలో కొలుస్తారు.
- **వైశాల్యం:**
  ఒక సమతల పటం ఆక్రమించిన ప్రదేశమును దాని వైశాల్యం అంటారు .
- వైశాల్యమును చ.మీ., చ.సెం.మీ, చ.కి.మీ. లెక్కిస్తారు.
- భుజంకొలత మరియు చుటుకొలతలు ఒకే ప్రమాణంలో ఉంటాయి.
- **త్రిభుజము**

1. ఒక త్రిభుజము భూమి b, ఎత్తు h అయిన వైశాల్యం

$(A) = \frac{1}{2} \times$ భూమి $\times$ ఎత్తు

$A = \frac{1}{2}bh$




$\therefore b = \frac{2A}{h}$ $\quad h = \frac{2A}{b}$


2. ఒక త్రిభుజం యొక్క భూమి, ఎత్తుల నిష్పత్తి a : b మరియు వైశాల్యం "A" అయిన

భూమి $= a \times \sqrt{\frac{2A}{ab}}$ ఎత్తు $= b \times \sqrt{\frac{2A}{ab}}$

3. ఒక త్రిభుజ భూమిని x% మరియు ఎత్తును y% పెంచిన వైశాల్యంలో పెరుగుదల శాతం $= \left(x + y + \frac{xy}{100}\right)\%$

**టెట్, సీటెట్ ప్రత్యేకం**

- **సమబాహు త్రిభుజం**
- అన్ని భుజములు సమానముగా గల త్రిభుజమును సమబాహు త్రిభుజం అంటారు.




- సమబాహు త్రిభుజ భుజము a అయిన
  (i) చుట్టుకొలత $= 3a$
  (ii) ఉన్నత లేదా ఎత్తు $= \frac{\sqrt{3}}{2}a$
  (iii) భుజము, ఉన్నతుల నిష్పతి $= 2 : \sqrt{3}$
  (iv) వైశాల్యం $= \frac{\sqrt{3}}{4}a^2$
- సమబాహు త్రిభుజ ఉన్నతి "h" అయిన
  (i) చుట్టుకొలత $= 2\sqrt{3}h$
  (ii) వైశాల్యం $= \frac{h^2}{\sqrt{3}}$

**Note:** మధ్య గత మరియు ఉన్నతి పొడవులు సమానం

- సమబాహు త్రిభుజ భుజాన్ని x% పెంచిన
  (i) ఎత్తు లేదా మధ్యగతలో పెరుగుదల శాతం x%
  (ii) చుట్టుకొలతలో పెరుగుదల శాతం= x%
  (iii) వైశాల్యంలో పెరుగుదల శాతం $= \left(2x + \frac{x^2}{100}\right)\%$
- సమబాహు త్రిభుజ భుజాన్ని x% తగ్గించిన
  (i) ఎత్తు లేదా మధ్యగతలో తగ్గుదల శాతం=x%
  (ii) చుట్టుకొలతలో తగ్గుదల శాతం =x%
  (iii) వైశాల్యంలో తగ్గుదల శాతం $= \left(2x - \frac{x^2}{100}\right)\%$
- సమబాహు త్రిభుజ భుజాన్ని "k" రెట్లు చేసిన
  (i) ఉన్నత లేదా మధ్యగత రేఖ "k" రెట్లు
  (ii) చుట్టుకొలత k రెట్లు
  (iii) వైశాల్యం $k^2$ రెట్లు అగును.
- రెండు సమబాహు త్రిభుజ భుజముల నిష్పత్తి a:b అయిన వాటి అనురూప
  (i) ఎత్తులు లేదా మధ్యగతల నిష్పత్తి =a:b
  (ii) చుట్టుకొలతల నిష్పత్తి = a:b
  (iii) వైశాల్యాల నిష్పత్తి $= a^2 : b^2$


⇒ సమబాహు త్రిభుజం యొక్క పరివ్యాసార్ధం $R = \frac{a}{\sqrt{3}}$

⇒ సమబాహు త్రిభుజం యొక్క అంతర వ్యాసార్ధం $r = \frac{a}{2\sqrt{3}}$

⇒ 'a' యూనిట్లు భుజం పొడవుగా కలిగిన సమబాహు త్రిభుజం యొక్క పరివృత్త వైశాల్యము $= \frac{\pi a^2}{3}$


⇒ 'a'యూనిట్లు భుజంగా కలిగిన సమబాహు త్రిభుజం యొక్క అంతర వృత్త వైశాల్యము $= \frac{\pi a^2}{12}$

- **సమద్విబాహు త్రిభుజం**
- రెండు భుజములు సమానముగా గల త్రిభుజమును సమద్విబాహు త్రిభుజం అంటారు.
  (i) భూమి "b" సమాన భుజములు a,a అయిన చుట్టుకొలత $(p) = 2a + b$




  (ii) ఎత్తు $(h) = \frac{1}{2}\sqrt{4a^2 - b^2}$
  (iii) వైశాల్యం $(A) = \frac{b}{4}\sqrt{4a^2 - b^2}$

- **విషమబాహు త్రిభుజము**
- మూడు భుజములు వేరువేరుగా వున్న త్రిభుజమును విషమబాహు త్రిభుజం అంటారు.
- త్రిభుజ భుజములు a,b,c అయిన




  (i) చుట్టుకొలత $(p) = a + b + c$
  (ii) వైశాల్యం $= \sqrt{s(s-a)(s-b)(s-c)}$

$$s = \frac{a+b+c}{2}$$

- దీనిని త్రిభుజ వైశాల్యమునకు హీరోన్ సూత్రం అంటారు.

⇒ a,b,cలు భుజాల పొడవులుగా కలిగిన విషయబాహు త్రిభుజం పరివృత్త వ్యాసార్ధం

$R = \frac{abc}{40}$

$\Delta = \sqrt{s(s-a)(s-b)(s-c)}$

అంతర వ్యాసార్ధం $r = \Delta/_s$


- **లంబకోణ త్రిభుజం**
- ఒక లంబకోణ త్రిభుజ భుజములు a,b అయిన

**విజేత**

For Feedback...
vijetha.nt@gmail.com

బీవీ రమణ
డైరెక్టర్ ఏకేఆర్ స్టడీ సర్కిల్,
తాండూరు, వికారాబాద్
9441022571






(i) కర్ణం పొడవు $= \sqrt{a^2 + b^2}$

(ii) చుట్టుకొలత $= a + b + \sqrt{a^2 + b^2}$

(iii) వైశాల్యం $= \frac{1}{2}ab$


(iv) లంబకోణ త్రిభుజ భుజములను వరుసగా x% మరియు y% పెంచిన వైశాల్యంలో పెరుగుదల శాతం $= \left(x + y + \frac{xy}{100}\right)\%$

(v) ఒక లంబకోణ త్రిభుజంలో ఏర్పర్చగల అతి పెద్ద దీర్ఘచతురస్ర వైశాల్యం $= \frac{1}{4}ab$

⇒ లంబకోణ త్రిభుజం యొక్క పరివ్యాసార్ధం $= \frac{\text{కర్ణము}}{2}$

⇒ లంబకోణ త్రిభుజం యొక్క అంతర వ్యాసార్ధము

$r = \frac{a+c-b}{2}$




- **లంబకోణ సమద్విబాహు త్రిభుజం**
- లంబకోణ సమద్విబాహు త్రిభుజ భుజం "a" అయిన
  (i) కర్ణం పొడవు $= \sqrt{2}a$
  (ii) చుట్టుకొలత $= \left(2 + \sqrt{2}\right)a$
  (iii) భుజము, కర్ణము నిష్పత్తి $= 1 : \sqrt{2}$
  (iv) వైశాల్యం $= \frac{1}{2}a^2$
- లంబకోణ సమద్విబాహు త్రిభుజ కర్ణం "d" అయిన
  (i) భుజం పొడవు $= \frac{d}{\sqrt{2}}$
  (ii) చుట్టుకొలత $= \left(\sqrt{2} + 1\right)d$
  (iii) వైశాల్యం $= \frac{1}{4}d^2$